# మాట్లాడని మల్లె మొగ్గ

"నువ్వెన్ని చెప్పినా నాన్నా, నాకా పిల్ల నచ్చలేదు. నువ్వు వెంటనే వాళ్ళకి ఉత్తరం వ్రాసేయడం మంచిది', అన్నాడు రంగనాథం

'ఆ పిల్లకేం తక్కువొచ్చిందని? అందానికేం లోటులేదు, అడిగినంత కట్నమిస్తానన్నారు. అయినా, నీకింత మూర్ఖపు పట్టుదలకూడదురా. మీ అమ్మేమో మంచం పట్టింది. కోడలు త్వరగా రావాలన్న బెంగ తప్ప, దానికింకే కోరికాలేదు. నీ పెళ్ళి ఎంత త్వరగా అయితే అంత మంచిది. అటుపైన నీ యిష్టం' అన్నారు గంగాధరం గారు.

'నీ మాటను వ్వే గాని, నా మాట వినిపించుకోకపోతే ఎలా నాన్నా? పిల్లయితే బాగానే ఉంది. నే కాదనటల్లేదుగా. కాని కంఠం అచ్చు మొగవాడి గొంతుకలా ఉంటుంది. ఆడుదన్న తర్వాత, కంఠస్వరం కాస్తయినా శ్రావ్యంగా లేకపోతే ఎంత ఏవగింపుగా ఉంటుందో ఆలోచించావా?'

'లేకపోతే, మధుర గానాలు చేసే అమ్మాయిలు కావాలంటే, ఎలా వస్తార్రా?' గంగాధరం గారు కొంచెం చిరాకుగా అన్నారు.

'అక్కడే నువ్వు పొరబడుతున్నావ్ నాన్నా. పాట రావాలని నేననలేదే. కంఠస్వరం సున్నితంగా ఉంటే చాలన్నాను. అయినా, ఎందుకిన్ని మాటలు? ఈ సంబంధం విషయంలో మటుకు నన్ను క్షమించు'.

'సరే! నీకు నచ్చిన పిల్లనే చూసుకో. పెళ్ళికి నేనభ్యంతరం పెట్టను. కాని వీలయినంత త్వరలో నువ్వో యింటివాడివయితే నీ తల్లి హృదయం సంతోషిస్తుంది'.

*   *   *

"గవర్నరుపేటలో..... కృష్ణమూర్తిగారమ్మాయిట. నాకు నచ్చింది నాన్నా. నువ్వెళ్ళి సంబంధం స్థిరపరుచుకొని వస్తే మంచిది" అన్నాడు, ఓరోజున రంగనాథం. ఆడపిల్ల తల్లిదండ్రులు తన దగ్గరకు రావాలన్న పట్టింపులేకపోవడంవల్ల గంగాధరం గారు వెంటనే బయలుదేరారు. 'ఆ పిల్ల గొంతుక

"పూరణ్"

పాట......' కాస్త హేళనగానే అన్నారు గంగాధరంగారు వెళ్ళేముందు.

అవును! తనకేం తెలుసు? ఆ పిల్ల కంఠస్వరం ఎలా వుంటుంది? పార్కులో చూశాడు. చాలా అందంగా ఉంది. మనసైంది. పార్కు జవాన్ని అడిగాడు ...... 'కృష్ణమూర్తిగారమ్మాయండి,' అన్నాడు అంతకంటే, ఆ పిల్లని గూర్చి తనకేమి తెలియదే! 'ఒకవేళ ఈ అమ్మాయి కంఠస్వరం కూడా విన సొంపుగా లేకపోతే, నాన్న ఏమనుకొంటాడు?' రంగనాథం కొంచెంగా మథనపడ్డాడు. అటు పైన, 'ఆఁ, పర్వాలేదు. గొంతుక బాగానే ఉండి ఉంటుంది' అని సర్దుకు పోయాడు.

*   *   *

పెళ్ళయిన తర్వాత తెలిసింది, పిల్ల మూగదని. 'వాడి ఖర్మ! వాడు అంతే పెట్టి పుట్టాడు' అనుకొన్నారు గంగాధరంగారు. కోడలు గడపలో కాలుపెట్టినా, 'అత్తయ్యా' అని నోరారా పిలించుకొనే అదృష్టం లేనందుకు, మరింత కృశించి పోయింది, మంచం పట్టిన రంగనాథం తల్లి.

తనకు తగిన శాస్తి జరిగిందని సరిపెట్టుకొన్నా, తల్లి హృదయాన్ని వ్యథపరచినందుకు, ఇప్పటికీ బాధపడుతూనే ఉన్నాడు రంగనాథం. అయితే కొంతమంది స్నేహితులుమటుకు అంటూంటారు. 'రంగనాథం! నీ జీవితమే హాయిరా, నీ మాటకెదురుండదు. నీ భార్య ఒక మాట్లాడని మల్లె మొగ్గ' అని ★

అలిజీబ్రా

ఓ చిరుతపులి కళ్ళడాక్టరువద్దకెళ్ళింది.

"బాబూ - నా కళ్ళకేదో వచ్చినట్టుందండీ. మా ఆవిడవైపుచూస్తే కళ్ళముందు మచ్చలు కనబడుతున్నాయండీ"

డాక్టరు: అదేవిటయ్యా! చిరుతపులి పెళ్ళాం వైపు చూస్తే, మచ్చలు కాపోతే ఇంకేం కనిపిస్తాయనుకున్నావ్?

చిరుతపులి: మా ఆవిడ చిరుతపులి కాదండీ. జీబ్రా!


త్వరలో కొత్త సీరియల్

అన్వేషణ

తెలుగు భాషా సమితి

బహుమతి పొందిన ఉత్తమ నవల

రచన: పోతుకూచి సాంబశివరావు